# కొత్త వెలుగు



వి. కల్యాణి సోమరాజ్

తెల్లవారి చాలాసేపే అయినా మబ్బులు దట్టంగా పట్టివుండటంవలన సూర్యుని వెలుగు కిరణాలు భూమిని ఇంకా తాకటంలేదు. దానికితోడు ఒకటే గాలి. సీత దొడ్లో నిన్ననే పుట్టిన కోడెదూడను పట్టుకోవాలని ప్రయత్నించి ఆయాసపడుతోంది.

''నీకెందుకే సీతా ఆ పని. నిండునెలలొచ్చిన దానివి అలా పరిగెత్తకూడదమ్మా!'' రంగమ్మ ఆవుకు మేత వేస్తూ మెల్లగా కోడలిని మందలించింది.

''అదికాదత్తా! అరగంట నుంచి చూస్తున్నాను, లోపల కట్టేద్దామని. అందితేనా. అసలే చలిగాలి ఎలా వీస్తోందో, నిన్న పుట్టిందో లేదో అప్పుడే ఎంత పొగరో'' ఒగరుస్తూ అంది. సీత మాటలకి రంగమ్మ నవ్వేస్తూ ''ఔను. సీతా! రేపు నా మనవడు కూడ ఇంతే. ఇలాగే పెరడంతా పరుగులు పెడుతూ నిన్ను తప్పించుకుంటూ ఛెంగు ఛెంగున గంతులేస్తాడు కాబోలు. ఇంక ఎంతలే, రేపో, మాపో!'' భావిని గురించిన సుందర స్వప్నంలో తానుండగానే, సీత ''అమ్మో!'' అంటూ వేసిన కేకతో ఈ లోకానికి వచ్చి ''ఏమైందే సీతా!'' అంటూ పరుగున దగ్గరకు వెళ్ళింది.

సీత మెల్లగా అక్కడే వున్న అరుగుమీద చతికిలపడి ''ఏం లేదత్తా! ఒక్కసారి నరాలన్నీ ఎలాగో లాగినట్లైంది''. ''నే చెప్తే వినవు కదా! గిలకలా తిరుగుతావు. అసలే అర్భకపు పిల్లవు. ఈ పనులన్నీ నీకెందుకు పోయి పడుకో... అన్నట్టు వాడుంటే కాస్త సిలు. ఎందుకైనా మంచిది మంత్రసానికి ఓ కబురు పెడతాను.''

''ఆయనింట్లో లేరత్తా! పొద్దున్నే చేనుకాడికెళ్ళారు. ఒకసారి చూసివస్తానంటూ!''

''మర్చేపోయాను. చెప్పే వెళ్ళాడు నాకు సంద్రం. రేపో మాపో కోతలు కూడ వచ్చిపడతాయి ఈ గాలి చూస్తే ఇలా వుంది పండిన పంట ఇంటికొచ్చేవరకు బెంగే కదా!'' రంగమ్మ తనలో తాను అనుకుంటూ పని చేసుకుంటోంది.

సీత అలాగే కూర్చుని, ఇందాకటి నుంచి తనని ఆటలు పట్టించి పెరడంతా తిప్పిన లేదూడ అమాయకంగా ఆత్రంగా తల్లిదగ్గర చేరి పాలు తాగుతుంటే మైమరచి చూస్తూ వుండిపోయింది పశు పక్ష్యాదుల్లో ఏ తేడాలున్నా మాతృత్వపు ప్రేమ ఒకటే!

సీత దురదృష్టమో, అదృష్టమో ఊహ తెలిసేసరికి తల్లిని, తండ్రిని పోగొట్టుకొని మేనత్త అయిన రంగమ్మ ఇల్లు చేరింది. అన్న కూతురు, అనాథ అని ఆపేక్షతోనే కడుపులో పెట్టుకుని పెంచింది సీతను. తను, చంద్రంతోపాటే అమ్మాని పిలిచేది సీత. సీతంటే, చంద్రానికి ఆరాధనతో కూడిన ప్రేమ. సీతకు అలాగే చిన్నప్పటినుంచి చంద్రం మాటలకు వినయంగా తలూపుతూ భక్తితో చూసుకునేది. సినిమాల్లోలాగా గట్లమ్మట, పుట్లమ్మట పాటలు పాడుకుంటూ తిరక్కపోయినా తమ ప్రేమలను మనసుల్లోనే భద్రంగా నిల్పుకొని పెంచుకొంటూ వచ్చారు. ''పిల్లనిస్తామంటూ'' చంద్రానికి సంబంధాలు రాకపోలేదు. డబ్బుకోసం ఆశ పడి పరాయివాళ్ళను చేసుకొని సీతకు అన్యాయం చేయాలని ఏ కోశాన లేదు రంగమ్మకి! ''సీత కేదో సంబంధం చూసి ముడి పెట్టేసెయ్యి. అన్ని వేలు కట్నం వదులుకుంటావా!'' అంటూ ఉచిత సలహాలు ఇచ్చిన వాళ్ళూ లేకపోలేదు. ఆలశ్యం అమృతం విషం అనుకుంటూ సీతకు పదహారు నిండగానే మంచి ముహూర్తం చూసి తన తాహతుకు తగినట్లు పెళ్లి జరిపించింది. భర్త అనురాగంతో, అత్త ఆపేక్షతో కొత్త జీవితంలో రెండో వసంతంలోకి అడుగు పెట్టింది సీత! తమందరి ప్రేమని పంచుకోటానికి మరొక ప్రాణి త్వరలో రాబోతోందని తెలిసిన రోజున ఆ ఇంట్లోవారి ఆనందానికి అంతు లేదు. మనవడిని ఎప్పుడు ఎత్తుకుందామా అన్న ఆరాటం అత్తలో, కొడుకుని ఎప్పుడు చూసుకొని మురిసిపోదామా అన్న ఆతృత భర్తలో చూసి సీత

మనసులో కొడుకుని తలుచుకొని ఉప్పొంగిపోయేది. తనలా కాకుండా తన బాబుకి ఎంతోమంది ప్రేమ లభ్యం కాబోతోంది. ఇందరి హృదయాల్లోను ఓలలాడుతూ హాయిగా పెరుగుతాడు తన బాబు!

* * *

చంద్రం ఒక చేత్తో పంచెను ఎత్తిపట్టుకొని చేను గట్టెమ్మట మెల్లగా నడుస్తున్నాడు. జివ్వున చలిగాలి వుండి వుండి మొహం తడిమిపోతోంది.. కంకులు బంగారం పులుముకున్నట్లు బరువుగా ఊగుతూ మెరుస్తున్నాయి. కొంత చేను కోతలు అయిపోయి 'కుప్ప' కోసం ఎదురు చూస్తోంది. సీతను పెళ్ళిచేసుకున్నాక కౌలు చేస్తున్న పొలంకాక రెండు ఎకరాలు సొంతానికి కొనుక్కున్నాడు చంద్రం. తండ్రి చేతిక్రింద పనిచేసిన చంద్రానికి వ్యవసాయం ఇప్పుడు కొట్టిన పిండే! తండ్రిపోయాక వున్న ఆస్తి రెట్టింపు చేసాడేకాని అమ్మిలగిలెయ్యలేదు. అయితే చంద్రం ఏ పని చేసినా తల్లిని సంప్రదించాల్సిందే! ఎందుకో తగని నమ్మకం అతనికి తల్లిమీద! తల్లి ఎప్పటినుంచో పోరుతోంది ఇల్లు పాతదైంది కాస్త పెంకు కప్పించమంటూ. సీతకు పాపం పెళ్ళి అయ్యాక ఒక్క నగంటూ ఏమి చేయించలేదు. ఇది కావాలంటూ ఏది నోరు తెరిచి అడగదు. ఈసారి సీతకు మెళ్ళోకి గొలుసు చేయించాలి. పంట మీద చాలా ఆశలు పెట్టుకున్నాడు చంద్రం! అతన్ని ఊరిస్తున్నట్లు ఊగుతోంది చేను. ఈ రోజు మబ్బులు ఇలా పట్టకపోతే మిగిలిన చేనుదికూడా కోతలు అయిపోయివుండేది కదా అని మనసులో కాస్త బెంగ పడ్డాడు చంద్రం.

"అదేమిటి చంద్రయ్యా! సన్నగా తుప్పర కూడా పడుతోంది అటుపడిఎటు వెళ్ళిపోతున్నావ్" తెలిసిన రైతు పలకరింపుకి చంద్రం కొద్దిగా ఉలిక్కిపడి మెల్లగా వెనక్కుతిరిగాడు.

"రామయ్యా! చూశావా. చేను. ఈసారి ఎకరానికి ఇరవైరాటినా ఆశ్చర్యం లేదు కదూ! కాని ఇప్పుడేంటి ఈగాలి కొంపదీసి ఏ ముసురులోకో దింపదుకదా!"

"ప్చ్! ఏం చేస్తాం చెప్పు బొత్తిగా దైవాధీనం బ్రతుకులు మనవి. ప్రతి ఏడు చూస్తున్నాంగా! పంట కల్లంలో వుండగానే ఏగాలిదేముడో వాన దేముడో ఎత్తుకు పోవటం. ఈ ఏడాదైనా పిల్లదానికి పెళ్ళిచేసి నా బరువు తీర్చుకోవచ్చు కదా అని గంపెడంత ఆశ పెట్టుకున్నాను. మరి ఏటి అవుద్దో సూద్దాం! చేను మంచి పొగురు మీదుంది. ఎన్నాళ్ళైంది ఇలాపండి"

ఇద్దరూ మాట్లాడుకుంటూ వూళ్ళోకి వచ్చేశారు. చినుకులు కాస్త ఉధృతం అయ్యాయి. దానికి తోడు గాలి.

సీత వసారాలోనే ఎదురైంది.

"సీతా! కాస్త తుండు ఇలా అందుకోవే! దీని తస్సదీయ ఈరోజే రావాలా వర్షం..."

"అదేమిటి అలావున్నావ్." సీత చేత తుండు అందుకుంటూ మొహం తుడుచుకుంటూ అదోలా వున్న సీత వాలకం చూస్తూ అన్నాడు.

"ఏంలేదు బావ. బాగానేవున్నాను." అంది నీరసంగా!

"ఏంబాగురా. పొద్దిటినుంచి దాని మొహం వాడిపోయేవుంది. ఎందుకైనా మంచిది కాస్త ఆ మంత్రసానమ్మకి కబురుసేద్దావంటే నువ్వులేవు."

"అలానే వెళ్ళివస్తాలే! కాస్త వర్షం వెలవనీ.." అంటూ పెరటివైపు వెళ్ళాడు చంద్రం. గడ్డి మేస్తూ అమాయకంగా సేదతీర్చుకుంటున్న ఎడ్లని, గేదలను, ఆవుని వరుసగా ఆదరంగా తడిమిచూసి నాటి ముందు గడ్డిసరిగ్గా చూసి ఆ తరువాతగాని ఇంట్లోకి అడుగు పెట్టలేదు.

"మళ్ళీ ఎక్కడికిరా వెళ్తావు ... అన్నం పెట్టాను..." ఇంట్లోకి చంద్రం రావటం గమనించకుండానే అనేసింది.

"చప్పున పెట్టేయ్!" అంటూ పీటవాల్చుకున్నాడు. ఇల్లంతా తడి తడిగా చికాగ్గావుంది.

"ఏమ్మా ఇల్లంతా కురుస్తున్నట్లుందే!"

"ఆ, కురవదురా! ఎన్నాళ్ళనుంచి పోరుతున్నాను. కాస్త పెంకు వేయించరా అని. మీనాన్న వున్నప్పుడు ఎప్పుడో వేసిన కొంప. కురవదామరి."

"ఈ ఏడాది ఇక ఆపనమ్మా! అప్పోసొప్పో చేసి డాబా యెయ్యటం కాయం"

టప్‌టప్‌న నాలుగు చినుకులు వచ్చి చంద్రం కంచంలో పడ్డాయి.

"సీత అన్నం తిందా!" కంచం పక్కకి జరుపుకుంటూ అన్నాడు.

"ఆం ఏం తింటం. ఆకల్లేదంటూ నాలుగు మెతుకులు కొరికి వెళ్ళింది. దాని వరస

**వనితలకు మనవి**

**కొత్తరకం వంటలు**

**క్లుప్తంగా వ్రాసి పంపితే**

**త్వరగా పరిశీలించ వీలు —సం.**

చూస్తుంటే ఇయ్యాల్లో రేపో కాన్పు వచ్చేలాగానే వుంది."

"అబ్బ ఈ వర్షంలోనా..."

"బాగుందిరా. మంచి రోజు చూసి పుడతారేటి పిల్లలు" కొడుకు అమాయకత్వానికి నవ్వు వచ్చింది రంగమ్మకి.

రాను రాను వర్షపు జోరు హెచ్చుతూవుంది వర్షానికి సహాయంగా నేను వున్నానంటూ గాలి! వాతావరణ వివరాలు అరగంట కొకసారి అందిస్తూనే వుంది చంద్రం పక్కనున్న ట్రాన్సిస్టర్! కాని ఎప్పుడు తగ్గు మొఖం పడుతుందన్న వార్త మాత్రం చెప్పలేదు. సీత మంచంలో దుప్పటి కప్పుకొని ముడుచుకు పడుకొంది. రంగమ్మకేం చేయాలో తెలియక కోడలి పక్కనే కూర్చుని వికృతంగా వీస్తున్న గాలి వంక చూస్తోంది.

ఆ రోజు ఐదు గంటలకే పొద్దువాలిపోయింది. గాలి, వర్షం అలసిపోకుండా తమ పని తాము చేసుకుపోతున్నాయి. క్రమేణ ఇంట్లో పొడిజాగ లేకుండా తడిసిపోయింది. ఇక్కడ కురుస్తోందని, అక్కడికి వెళ్తే మెల్లగా అక్కడా చినుకులే! నెత్తిమీద దుప్పట్లు కప్పుకొని పొడిజాగ కోసం వెతుక్కుంటూ ముగ్గురు భయం భయంగా చూస్తుండిపోయారు.

"అత్తా! ఈ వర్షం ఇంక తగ్గదా!" సీత వుండబట లేక అడిగింది.

"తగ్గిపోతుందే! దానికి మాత్రం విసుగెయ్యదు. నీకు ఆకలేస్తోందా! బొత్తిగా పొద్దున కూడ ఏమి తినలేదు..."

"వద్దత్తా! నాకేం తినాలనిలేదు. ఈ వర్షం తగ్గిపోతే బాగుండ్ను..."

ఉన్నట్టుండి పశువుల పాకనుంచి గొడ్ల అరుపులు భయంకరంగా విన్పించసాగాయి.

"అమ్మా గొడ్లెందుకో అరుస్తున్నాయి. ఒకసారి వెళ్ళి చూసివస్తాను..." చంద్రం ఖంగారుగా లేచాడు.

"వద్దురా! ఈ చీకట్లో ఎక్కడికి వెళ్ళటం. కాస్త తగ్గనీ అందరం వెళ్ళి చూద్దాం" రంగమ్మ భయంగా అంది.

"అదేమిటమ్మా! మనం తిండ్లు అన్నీ వేసుకొని కూర్చుని వాటి సంగతి పట్టించుకోకపోతే ఎలా." చంద్రం అయిష్టంగా వుండిపోయాడు.

మనసులో అమాయకమైన ఆ జీవుల గతి ఏమిటన్నట్లు బాధగా వుంది. మరోకవంక మహాలక్ష్మిలా అలంకరించుకున్న చేను ఈ గాలివాన కేమౌతుందో! అన్న బెంగ! ఇంతలో ఫెళ్ళుమంటున్న పెద్ద శబ్దం కలగా పులగంగా పశువుల అరుపులు... ఇక చంద్రం నిలవలేకపోయాడు. "పాక కూలుతోందేమో! వాటిని విడిపించివస్తా!" అంటూ దొడ్డితలుపు తీసుక్కొని పరుగుపెట్టాడు. అంతే! మరో నిముషంలో అమ్మా! అన్న చంద్రం కేకతోపాటు పాక పెద్ద శబ్దం చేసుకుంటూ కూలిపోయింది.

"బాబూ! చంద్రం...ఎందుకు వెళ్ళావురా" గొల్లుమంది రంగమ్మ సీత కంతా అయోమయంగా అర్థం కాకుండా వుంది. కళ్ళు తిరుగుతున్నట్లు రంగమ్మ భుజంమీద తల వాల్చింది. "అయ్యో తల్లీ! పదవే బయటకైనా పోదాం. ఇదికూడ కూలుతున్నట్లుంది" అంటూ వాలిపోతున్న సీతను నడిపించుకుంటూ ఇల్లు వదిలింది రంగమ్మ! ఎక్కడ చూసినా నీరు. ఎన్నో మైళ్ళ వెనకాతల వున్న సముద్రం ఆ వూరివారిని పలకరించటానికి వూళ్ళోకి పరుగులు పెడుతూ వస్తోంది. జోరుగా వీస్తున్న ఆ ఈదురుగాలికి రాలి ఎగిరి పోకుండా సీతను రెండు చేతులతో పట్టేసింది రంగమ్మ. "చంద్రం" ఏమైనాడు. చచ్చిపోయాడా!" రంగమ్మ దుఃఖం ఆగటంలేదు. కాని ఆవిడ కంటినీరు ఆ నీటి ప్రవాహంలో ఎన్నోవంతు!

వుండి వుండి మెరుస్తున్న మెరుపులకు చెట్టేదో పుట్టేదో కన్పిస్తోంది. జనం అంతా గగ్గోలు పడుతూ, పోయిన ఆత్మీయుల కోసం ఏడుస్తూనే తమ ప్రాణాలైనా దక్కించుకోవాలన్నట్లు దిక్కుతోచక పరుగు పెడుతున్నారు. ఆ వూళ్ళో రామాలయం కాస్త ఎత్తుగా వుండి గట్టిగా వున్న గుడి! అందరికి ఆశ్రయం ఇవ్వగలిగింది. కాని ఆ కొంచెం దూరం వెళ్ళాలన్నా సాధ్యమయ్యేలాలేదు ఎవరికి! మనుష్యుల సహితం ఎగిరేసుకుపోయే పెనుగాలి ఒకవైపు, పరవళ్ళు పెడుతూ ప్రవహిస్తున్న నీరు మరొకవైపు – మధ్యమధ్య మెరుపులతో వికృతంగా కురుస్తున్న వర్షం...

## డాక్టర్ సలహాలు

వై. వి. ఎల్. — మద్రాస్

నా వయసు 17 సంవత్సరములు. నేను అన్నం తినిన వెంటనే విరోచనము అవుతున్నది. 2 గంటలకు ఒకసారి ఆకలి వేస్తున్నది.

★ దీనిని 'ఇంటస్టైనల్ హర్రీ' అంటారు. దీనికి 'బెలాడినాల్ రిటార్డ్' అనే మాత్రలు ఉదయం సగం, రాత్రి సగం వాడండి. మజ్జిగ ఎక్కువ తీసుకుంటే మంచిది.

ఎన్. ఎస్. ఆర్. — ఒంగోలు

నా వయసు 25 సం॥లు. 2 సం॥ల క్రితం వీపులో ఎడమ ప్రక్క నొప్పి వస్తే డాక్టరు 'టి. బి.' అని వైద్యము చేసారు. ఇప్పుడు గూడా కొంచెము నొప్పి వున్నది. మరల 'టి. బి.' వస్తుందా ?

★ 'టి. బి.' ఎముకకు వచ్చినపుడు పూర్తిగా మాననిదే వైద్యం నిలపకూడదు. ఇంజక్షనులు మాత్రలు కనీసం 1 సంవత్సరము విడవకుండా వాడాలి. తరచు 'ఎక్స్—రే' లు తీసి వైద్యులు వ్యాధియొక్క స్థితిని నిర్ణయించాలి. డాక్టరు వైద్యము నిలుపమనేదాకా మందులు వాడాలి వెన్నెముకకు 'టి. బి.' వచ్చినపుడు 'ప్లాస్టర్ ఆఫ్ పారిస్ జాకెట్టు'లో పూర్తి విశ్రాంతి అవసరం.

వై. వి. కె. — తెనాలి

నాకు చాలా రోజులనుండి కళ్ళు మంటలుగా వుంటున్నాయి.ఒక్కోసారి నొప్పిగాగూడావుంటుంది.

★ వాతావరణంలో ఎక్కువ దుమ్ము వున్నప్పుడు, శరీరంలో 'రిబోఫ్లావిన్' అనే 'బి' విటమిన్ లోపించి నప్పుడు తరచూ ఇలా రావటం జరుగుతుంది. ప్రతిరోజూ 'ఆప్టెక్స్' 'ఐ' లోషన్‌తో కళ్ళు శుభ్రపరచుకోవటం, సగ్గుబియ్యం జావ 10 రోజులపాటు వరుసగా తీసుకోవటం, 'రిబోఫ్లేవిన్' మాత్రలు రోజుకి 2 వంతున 1 నెల రోజులు తీసుకుంటే తగ్గుతుంది.

ఎం. ఆర్. ఆర్. — నాగపూర్

మా అబ్బాయికి 6 సంవత్సరములు. అస్తమానమూ జలుబుచేస్తుంటే వైద్యులకు చూపించాము. వారు అవయవములన్నీ కుడి—ఎడమలు తారుమారయినవని చెప్పినారు. ప్రమాదమేమీ లేదన్నారు. ఏమైనా మందులు వాడాలా ?

★ శరీరంలో వున్న కొన్ని భాగములు కుడివైపున వున్నవి ఎడమ వైపుకు, ఎడమ వైపున వున్నవి కుడివైపుకి తారుమారవటం — శిశువు తల్లి గర్భంలో వడ్డ మూడు నెలల లోపలే జరుగుతుంది. దీనిని 'డెక్స్ట్రోకార్డియా' అంటారు. పిండము ఏర్పడిన దగ్గరనుండి ప్రసవం ఏర్పడే వరకు ప్రతి సెకండుకు శిశువులో జరిగే రసాయనిక భౌతిక మార్పులు అందరూ తెలుసుకుంటే మనం ఎందుకు వంకరలు లేకుండా పుట్టామా అని ఆలోచన తప్పకుండా వస్తుంది. ఏ లోపం లేకుండా పుట్టటం ఆశ్చర్యం గాని లోపం వున్నప్పుడు ఆశ్చర్యపడనవసరం లేదు. మీ బాబుకి మందులేమీ అవసరం లేదు.

టి. ఆర్. ఆర్. — మడికొండ

నా వయస్సు 28 సంవత్సరములు. నేను 'మయోపతీ'తో బాధపడుతున్నాను. ఇదివరకు బాగా నడవగలిగేవాడిని. ప్రస్తుతం కొంచెము దూరం గూడా నడవలేకపోతున్నాను. అన్నిరకాల వైద్యాలు చేయించుకున్నాను. ఏమీ ప్రయోజనం కన్పించలేదు.

★ మీకు డాక్టర్లు చెప్పిన విషయాలు నిజమైనవే. ఈ రోగం వచ్చినపుడు కొద్దిగా బలం రావటానికి చికిత్స చేయకలరుకాని రోగాన్ని అరికట్టటం చేయలేరు. ఎందువలనంటే ఈ రోగం పుట్టకతోనే 'జెనిటిక్' మార్పువల్ల వస్తుంది. ఏదైనా ఒక అంగములో లోపం అయితే నివారించటానికి ప్రయత్నించవచ్చుగాని ప్రతి అణువులోను ఇమిడివున్న 'జీన్సు'లలో మార్పులను తీసుకొనిరావటం యింతవరకు కనుగొనబడలేదు.

మీకు ఏ వైద్య శాస్త్రమైనా చెయ్యగలిగేది తాత్కాలిక ఉపశమనం మాత్రమే.

వి. ఎస్. ఎస్. — హైదరబాద్

నాకు 15 రోజులు జ్వరం వచ్చి తగ్గినది. ఇప్పుడు గుండెదడ, నీరసంగా వుంటోంది. నిద్ర రావటం లేదు.

★ జ్వరం వచ్చినపుడు పథ్యం పేరిట లంఖణాలు చెయ్యటం మనలో చాలా తీవ్రంగా వున్నది

శాస్త్రీయంగా జ్వరం వచ్చిన వారికి మామూలుకన్నా రెండింతలు 'కేలరీలు' శక్తి కావలసి వుంటుంది. మనం ఆహారం తీసుకోపోవటం వల్ల మామూలుగా రావలసిన 'కాలరీ'లు గూడా మన శరీరానికి రావు. జ్వరం తగ్గిన తర్వాత విపరీతమైన నీరసం రావటానికి ఇది ముఖ్య కారణం.

ఆహారాన్ని రోగానికి తగినట్లుగా తీసుకోవచ్చును. ఎక్కువ 'కాలరీ'లు వచ్చేటట్టుగా తీసుకోవాలి.

కె. ఎన్ ఆర్. — మచిలీపట్నం

న వయసు 45 సంవత్సరములు. 3 సం॥ల నుండి కొంచెము సేపు చదివితే కంటిచూపు మసకగా వుంటోంది. కళ్ళజోడు వాడుతున్నాను. కొన్ని రోజులయిన తరువాత మరలా అలాగే అయితే మూత్ర పరీక్షచేసి షుగర్ వున్నదని మందులు వాడమన్నారు. కళ్ళజోడు గూడా మార్చాను. అయినా అలాగే వున్నది.

★ వయస్సు పైబడుతున్న కొలది కంటిలోని 'లెన్సు' కొన్ని ప్రకృతిసిద్ధమైన మార్పులను చెందుతుంది దీనికి తోడుగా 'డయాబెటిస్' వున్నప్పుడు ఈ మార్పులు ఇంకా త్వరగా జరిగి కంటిలోపలి రక్తనాళాలు గూడా కంటిలోపలి పొరలకు రక్తము సరిగా సరఫరా చేయలేవు. అందువలనే ఇలా జరుగుతుంది.

'డయాబెటిస్' వున్నప్పుడు మందులు వాడటమే కాకుండా ఆహార పదార్థాలను మితంగా తీసుకోవటం, క్రొవ్వు పదార్థాలను మానటం చెయ్యాలి.

—డా॥ కె. వెంకటేశ్వరరావు

---

జారిపోతున్న సీతను గట్టిగా పట్టుకుంటూ ఇక నడవలేక ఆయాసపడుతూ చెట్టుకొమ్మ ఒకటి చేతికి చిక్కితే సీతను కాస్త ఆనించింది. మరుక్షణంలో తేలిగ్గావున్న కొమ్మ సీత వాలగానే జరిగి ప్రవాహంలో కొట్టుకు పోయింది. 'సీతా ! సీతా !' అంటూ రంగమ్మ దిక్కుతోచక పిచ్చిదానిలా పరుగు పెట్టబోయి ఏ లోతుగుంటలోనో కాలువేసి శాశ్వతంగా కూరుకు పోయింది.

ఎటు చూసినా నీరు ! అమాయకంగా ఏమి తెలియనట్లు ఏమి పట్టనట్లు పరుగులు పెడుతోంది జలదేవత ! ఆకలిగొన్న సింహంలా ప్రకృతి ప్రళయ తాండవం చేస్తోంది. ఇళ్ళు కూలుతున్నాయి. జనం చస్తున్నారు. గొడ్డూగోదా సంగతి చెప్పక్కర్లేదు. చెట్లు, చేమ వేళ్ళతోసహా కూలుతున్నాయి. నిన్నటి వరకు బంగారంలా మెరిసిన పంట నీటి పాలైంది. ఎన్నో కుటుంబాలు విచిత్రంగా విడిపోయాయి. కొందరు చనిపోయి, కొందరు కొట్టుకు పోయారు.

## కొత్త వెలుగు

తల్లిదండ్రీ లేని పిల్లలు, పిల్లలు పోగొట్టుకున్న తల్లిదండ్రులు, భార్యని పోగొట్టుకున్న భర్తలు, భర్తను పోగొట్టుకున్న భార్యలు ! విధి క్రూర వదనం వికటాట్ట హాసం చేస్తోంది !

సీతను మోస్తున్న కొమ్మ ప్రయాణం చేసి చేసి అడ్డుగా మరొక చెట్టు ఆపటంతో కదల్లేక ఆగిపోయింది. అవిరామంగా చేసిన ప్రకృతి ప్రళయ నృత్యం ఆపి విశ్రాంతి తీసుకొంది ఈ వింత చూద్దామనికా అన్నట్లు సూర్యుడు పరామర్శించటానికి వచ్చాడు. సహాయ కార్యక్రమాలు ఆరంభమైయ్యాయి. కొంతమంది సేవా బృందం సీతను తొలగించి శిబిరం చేర్చారు. అయితే సీత కివేమి తెలియవు.

సీత రెండో రోజున కళ్ళు తెరచి చుట్టూ చూసింది. తను ఏమైనా పీడకల కన్నదేమో ! అబ్బ ఎంత భయంకరమైన కల. అనుకుంటూ కళ్ళు ఎత్తి పరిశీలించింది అది కల కాదు. నిజమే ! అయితే తమవారంతా ఏమైనట్లు. తనెలా బతికింది ? అందర్నీ పొట్టన బెట్టుకున్న విధి తననిమాత్రం విడదీసి ఎందుకు బతికించింది ? ఎందుకింత కఠిన శిక్ష తనకు ? తన పాప ఏమైనట్లు తనను తాను చూసుకుంటూ అనుకుంది. తెల్లని దుస్తుల్లో వున్న నర్స్ గుడ్డల్లో చుట్టివున్న పసికందును సీత కందిస్తూ ''మగబిడ్డ'' అంది.

అన్ని బంధాలు తెగిపోయిన తనకు ఈ కొత్త బంధం ఏమిటి ? సీత కన్నీటి పొర మధ్య 'బాబు' మసక మసకగా కన్పించాడు. నీకోసం కలవరించిన నీ బామ్మ, నాన్న నిన్ను చూడకుండానే పోయారు. ఇక నా కెవరు మిగిలారు అనుకుంటున్న తరుణాన నువ్వు వచ్చావు. నవ్వాలో, ఏడవాలో అర్థం కావటంలేదు. ''సీత బాబుని గుండెలకు అదుముకుంటూ బావురుమంది. ఏమి తెలియని పసివాడి నుంచి ''చిరునవ్వే'' సమాధానంగా వచ్చింది !